కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలు చేస్తోంది

● మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



కొండమల్లేపల్లి : నల్ల జెండాలతో రాస్తారోకో చేసి నిరసన తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, బీఆర్ఎస్ నాయకులు

కొండమల్లేపల్లి : కాళేశ్వరంపై కాంగ్రెస్ పార్టీ అనవసర రాద్ధాంతం చేస్తూ తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసివేసి నది జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని బీబీబీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా రమావత్ రవీంద్రకుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం లేనిపోని ఆరోపణలతో మాజీ సీఎం కేసీఆర్‌పై అభాండాలు మోపితే ఊరుకోమని మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. అసెంబ్లీలో కాళేశ్వరంపై చర్చ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మైక్ కట్ చేసి గొంతునొక్కడంపై సోమవారం బీఆర్ఎస్ శ్రేణులు మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డికాలనీ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని దహనం చేశారు. ఈ కార్యక్రమంలో యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ధనావత్ చిట్టిబాబునాయక్, అన్నభీమోజు నాగార్జునచారి, ఎండి.మోసిన్‌అలీ, ఎండి.యూసుఫ్, హాతీరాంనాయక్, పాల్గొన్నారు.

హాలియా : కాళేశ్వరం విచారణను సీబీఐకి అప్పగించడాన్ని తక్షణమే విరమించుకోవాలని సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారానికి నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం హాలియా పట్టణంలోని ప్రధాన సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, రవినాయక్, పిడిగం నాగయ్య, నాయకులు సుందర్‌రెడ్డి, వడ్డె సతీష్‌రెడ్డి, సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

రైతుల సంక్షేమం కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు

వేములపల్లి : రాష్ట్ర రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి తెలంగాణ బీడు భూములను పంట పొలాలుగా మార్చారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చిర్ర మల్లయ్యయాదవ్, కట్టా మల్లేష్‌గౌడ్, మజ్జిగపు సుధాకర్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్, రాజగోపాల్‌రావు, సైదిరెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

దేవరకొండ: కాళేశ్వరం ప్రాజెక్టుపై విష ప్రచారం చేసి ప్రాజెక్టును శాశ్వతంగా మూసివేసి గోదావరి నదీ జలాలను ఆంధ్రకు తరలించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నారని బీఆర్ఎస్ దేవరకొండ మండల అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి ఆరోపించారు. సోమవారం దేవరకొండ పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టును కాపాడుకునేందుకు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

డిండి: కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్టును సీబీఐకి అప్పగించాలని కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో తీర్మానించడం పట్ల సోమవారం డిండి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. స్థానిక రాజీవ్‌గాంధీ చౌరస్తా వద్ద నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించారు. కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు గిరమోని శ్రీను, బీఆర్ఎస్‌వీ మండలాధ్యక్షుడు గుర్రం సురేష్, తిర్పతయ్య, లింగమయ్య, రశీదు, జైపాల్, మోహినొద్దీన్, లక్ష్మయ్య, శ్రీశైలం తదతరులు పాల్గొన్నారు.



దేవరకొండలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



హాలియాలో ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, నాయకులు



మిర్యాలగూడ : ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు స్థల పరిశీలన



ప్రభుత్వ భూమిని పరిశీలిస్తున్న తహసీల్దార్ కృష్ణయ్య

నిడమనూరు : మండలంలోని ఊట్కూరులో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు స్థలాన్ని తహసీల్దారు జంగాల కృష్ణయ్య, డివిజన్ సర్వేయర్ విజయ్, సర్వేయర్ల బృందం సోమవారం పరిశీలించింది. రెసిడెన్షియల్ స్కూల్‌కు 20 ఎకరాలు స్థలం కావాల్సి ఉంది. స్థల పరిశీలనకు కలెక్టర్ ఇలా త్రిపాఠి రావాల్సి ఉండగా సోమవారం పర్యటన వాయిదా పడింది. ఊట్కూరు గ్రామంలో సర్వే నంబరులో 358లో 6-28 ఎకరాలు స్థలం ఉండగా, దాని పక్కనే ఎస్సెల్బీసీకి గతంలో భూసేకరణ చేసిన స్థలం 3 ఎకరాల 16 గుంటలు ఉంది. మరో చోట సర్వే నంబరు 352లో 4 ఎకరాల 36 గుంటలు మొత్తంగా 15 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. మరో 5 ఎకరాలు భూసేకరణ చేస్తే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించవచ్చని స్థానిక నాయకులు మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి దృష్టికి తీసుకవచ్చారు. ఈనేపథ్యంలో జానారెడ్డి ఒకసారి స్థలాన్ని పరిశీలించారు. పరిశీలించిన స్థలం పక్కనే రైతులు కూడా మార్కెట్ ధరకు భూమిని ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది. ఊట్కూరులో 447 సర్వే నంబరులో 30 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు.

రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం



రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ కార్యకర్తలు

మిర్యాలగూడ టౌన్ : బీహార్ ఎన్నికల ర్యాలీలో రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ తల్లిపై అనుచిత వాఖ్యాలను చేసినందుకు నిరసనగా సోమవారం అద్దంకి-నార్కట్‌పల్లి ప్రధాన రహదారి రామచంద్రగూడెం చౌరస్తా వద్ద మండల బీజేపీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు జంగిలి రవికుమార్ మాట్లాడారు. రాహుల్‌గాంధీ తక్షణమే మోదీకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పల్లా శ్రీను, ఉపాధ్యక్షులు ధీరావత్ బాలునాయక్, కుర్ర సాయి, తేజావత్ జగదీష్, వెంకన్న,భూక్య సక్రాం నాయక్, అవిరెళ్ల ప్రభాకర్ తదితరులున్నారు.

గోలి రాంరెడ్డికి నివాళి

హాలియా: అనుముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోలి రాంరెడ్డి ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి సోమవారం మృతుడు రాంరెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, కర్నాటి లింగారెడ్డి, మేరెడ్డి వెంకట్‌రాహుల్, వెంకట్ రెడ్డి, గోలి జగన్మోహన్‌రెడ్డి, కుందూరు రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జానారెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి

క్లుప్తంగా

కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలి

దేవరకొండ: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించనున్న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ కోరారు. సోమవారం దేవరకొండ పట్టణంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వసతి గృహాలకు పక్కా భవనాలు నిర్మించాలని కోరారు. సమావేశంలో గణేశ్, రాజేష్, రోహిత్, అఖిల్, రామలింగం, అనిల్, శివరాం , మునేష్, ప్రశాంత్ తదితరులున్నారు.

వన్ టౌన్ సీఐగా నాగభూషణం

మిర్యాలగూడ అర్బన్ : వన్ టౌన్ సీఐగా నాగభూషణం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న మోతీరాం బదిలీపై హైదరాబాద్‌కు వెళ్లగా ఆయన స్థానంలో నాగభూషణం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిబ్బంది సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తామని, చట్టవ్యతిరేక చర్యలకు ఎవరైనా పాల్పడినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

మాదిగ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండలం అవంతిపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో సోమవారం మిర్యాలగూడ డివిజన్ మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల డిజిటల్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు, విద్యుత్ శాఖలో పదోన్నతులు పొందిన మాదిగ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి పాల్వాయి వెంకటయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు రేగూరి రాము, బచ్చలకూరి సైదులు, వంగూరి వీరయ్య, జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల జానయ్య, డివిజన్ అధ్యక్షులు ఎం. సైదులు, ప్రధాన కార్యదర్శి కత్తి అంజికుమార్, కోశాధికారి ఈట నాగేందర్ తదితరులున్నారు.

హైదరాబాద్‌కు తరలివెళ్లిన ఉద్యోగులు



మిర్యాలగూడ నుంచి హైదరాబాద్‌కు తరలివెళ్తున్న ఉద్యోగులు

మిర్యాలగూడ టౌన్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే ఆత్మ గౌరవ సభకు స్థానిక తెలంగాణ అమరుల స్థూపం నుంచి ఉద్యోగులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వలదాసు భూలక్ష్మి మాట్లాడారు. తరలివెళ్లిన వారిలో యూనియన్ మహిళా జిల్లా కన్వీనర్ సీత, జిల్లా ఉపాధ్యక్షులు దాశరాజు మధు, తోట యోగేందర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చంద్రశేఖర్, సాయికుమార్, నాగయ్య తదితరులున్నారు.

నేటి నుంచి పవిత్రోత్సవాలు

నాగార్జునసాగర్: నందికొండ మున్సిపాలిటీ హిల్‌కాలనీలోని సాగర్ జలాశయతీరంలో గల రమాసహిత సత్యనారాయణస్వామి ఆలయంలో మంగళవారం నుంచి శుక్రవారం వరకు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నారు. మొదటి రోజు విశ్వక్సేనపూజ అఖండ స్థాపన, బుధవారం హోమం, గురువారం పవిత్రదివాసం, పవిత్రారోహణ, శుక్రవారం పూర్ణాహుతి, లక్ష్మీ కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు రాధాకృష్ణమాచార్యులు తెలిపారు. భక్తులు ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

అర్హులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

కొండమల్లేపల్లి (చింతపల్లి): అర్హులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారి ఐలయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచుల పదవీ కాలం ముగిసిన తర్వాత గ్రామాల్లో సమస్యలు పెరిగాయని అన్నారు. గ్రామాల్లో రోడ్లకు మరమ్మతులు చేయాలని కోరారు. అర్హులందరికీ పింఛన్ ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఉడుగుండ్ల రాములు, పోలె యాదయ్య, తదితరులున్నారు.

సభ్యత్వాలు రెన్యువల్ చేసుకోవాలి

త్రిపురారం : భవన నిర్మాణ కార్మికులు తమ సభ్యత్వాలను రెన్యువల్ చేసుకోవాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కేశవులు అన్నారు. సోమవారం త్రిపురారం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో త్రిపురారం అధ్యక్షుడు మాసారం రామకృష్ణ, బైరం శ్రీను కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి

● డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



చెక్కు అందజేస్తున్న కుంభం శ్రీనివాస్‌రెడ్డి

మునుగోడు: మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మునుగోడు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 66 మందికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలకు కల్యాణక్ష్మి, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్‌తో పాటు సబ్సిడీ గ్యాస్ అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందన్నారు. మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు అందిస్తోందన్నారు. కార్యక్రమంలో చండూరు మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి, తహసీల్దార్ ఎస్.నరేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మాజీ సర్పంచ్‌లు మిర్యాల వెంకన్న, జాల వెంకన్న, పాల్వాయి చెన్నారెడ్డి, మాదగోని రాజేష్‌గౌడ్, ఆరేళ్ల సైదులు, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ జాబితానుంచి తొలగించడం రాజ్యాంగ వ్యతిరేకం



మాట్లాడుతున్న రవినాయక్

మిర్యాలగూడ అర్బన్ : 50ఏళ్లుగా ఎస్టీ జాబితాలో ఉన్న లంబాడీ గిరిజనులను ఎస్టీ జాబితానుంచి తొలగించాలని సోయంబాబురావు, తెల్లం వెంకట్రావులు డిమాండ్ చేయడం రాజ్యాంగ వ్యతిరేకమని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రవినాయక్ అన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన తెగల్లో ఘర్షణ సృష్టించి లబ్ధిపొందాలని చూడటం దారుణమన్నారు. బీజేపీ సహకారంతో సోయం బాబురావు లంబాడీలకు వ్యతిరేకంగా ఢిల్లీలో సభ నిర్వహించి రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిగతంగా వారు ఈ వాఖ్యలు చేస్తున్నారా..? లేక కాంగ్రెస్ పార్టీ విధానమా అని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గిరిజనులకు ఇచ్చిన 15 రకాల హామీలపై పోరాడకుండా వారి దృష్టిని మళ్లించేందుకు కుట్రపూరితంగా ఆ పార్టీ వ్యవహరిస్తుందనే అనుమానం కలుగుతుందన్నారు. ఆయన వెంట ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బానోతు నాగేశ్వర్‌రావు, తదితరులున్నారు.

సభ్యత్వం అందజేత



సభ్యత్వాన్ని అందజేస్తున్న రాష్ట్ర కోశాధికారి సత్యనారాయణ

హాలియా : నాగార్జున సాగర్ నియోజకవర్గంలో మున్నూరుకాపు సంఘ బలోపేతానికి సంఘం నాయకులు కృషి చేయాలని ఆ సంఘం రాష్ట్ర కోశాధికారి కంచి సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు వాసుదేవుల వెంకట నర్సయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని విశ్రాంతి భవనంలో జరిగిన మున్నూరుకాపు సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం సభ్యత్వ నమోదును ప్రారంభించారు. కార్యక్రమంలో సాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, హాలియా పట్టణ అధ్యక్షుడు గోపిశెట్టి నరసింహ, సురుగు నారాయణ, అన్నెబోయిన వెంకటయ్య, వనమాల కోటి, జానయ్య, గోపిశెట్టి మధు, సోమయ్య, ముత్యాల జానయ్య ఉన్నారు.

విద్యార్థుల వివరాలు యూడైస్ ప్లస్‌లో నమోదు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ బాలు

మిర్యాలగూడ : ప్రతి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రతి విద్యార్థి వివరాలను యుడైస్ ప్లస్‌లో నమోదు చేయాలని ఎంఈఓ బాలు అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మార్సీ భవనంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు సంవత్సరాలు గల విద్యార్థులకు ఆధార్ అప్లికేషన్ అపార్ ఐడీ జనరేట్ చేయాలని, ప్రతి పాఠశాల తప్పనిసరిగా ప్రభుత్వ గుర్తింపు పొంది ఉండాలన్నారు. పాఠశాల గుర్తింపు ఏ పేరుతో ఉందో అదేవిధంగా పాఠశాలల బోర్డులు ఉండాలని, మూసివేసిన పాఠశాలలు రికార్డులను ఎమ్మార్సీ కేంద్రానికి అప్పగించాలని లేనట్లయితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. అడ్మిషన్ రిజిస్టర్లన్ అప్‌డేట్ చేసుకోవాలని, ఎలాంటి ఆధారాలు లేకుండా పుట్టిన తేదీ మార్చకూడదన్నారు. కార్యక్రమంలో పలు ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్‌లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలి

హాలియా : హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 48 సర్వే నంబర్‌లో నివాసం ఉంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి అవుతా సైదులు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 21 నెలలు గడుస్తున్నా ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. తక్షణమే పేదలకు ఇళ్ల పట్టాలు అందించడంతో పాటు మున్సిపాలిటీలో వంద రోజుల పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ శాంతిలాల్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, వెంకన్న, పాల్గొన్నారు.

యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు



పెద్దవూరలో రాస్తారోకో చేస్తున్న రైతులు

నిడమనూరు : యూరియా కోసం రైతులు రోడ్డెక్కారు. కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి-167పై నిడమనూరు బస్టాండు వద్ద రెండు గంటలపాటు రైతులు రాస్తారోకో చేశారు. బహిరంగ మార్కెట్‌లో యూరియా లేకపోవడం, సహకార సంఘాల ద్వారానే యూరియా విక్రయాలు సాగుతుండడంతో.. సోమవారం రైతులు ఉదయం 5 గంటలకే సహకార సంఘం వద్దకు చేరారు. యూరియా లారీలు రావనే సమాచారంతో రైతులు కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారిపై బైఠాయించారు. ఉదయం ఏడున్నర గంటల నుంచి 10 గంటల వరకు రోడ్డుపై ధర్నా చేశారు. రెండు రోజుల్లో మిర్యాలగూడకు యూరియా రైలు ర్యాక్ వస్తుందని, యూరియా అందిస్తామని వ్యవసాయాధికారి మునికృష్ణయ్య, ఎస్ఐ ఉప్పు సరేష్ చెప్పినప్పటికీ రైతులు వినలేదు. కొంతసేపటికీ యూరియా కూపన్లు అందించి, ఈరోజు వచ్చిన వారికి ప్రాధాన్యం ఇచ్చి యూరియా పంపిణీ చేస్తామని చెప్పడంతో రైతులు రాస్తారోకో విరమించారు. రైతుల ఆందోళనకు సీపీఎం, రైతు సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

పెద్దవూర: మండల కేంద్రంలో యూరియా కోసం రైతులు రోడ్డెక్కారు. సోమవారం యూరియా కోసం మండలంలోని పలు గ్రామాల నుంచి మూడు వందలకు పైగా రైతులు పీఏసీఎస్ వద్దకు వచ్చి పాస్‌బుక్ జీరాక్స్‌లను జడ్చర్ల-కోదాడ జాతీయ రహదారి దాకా వరుసలో ఉంచారు. యూరియా కోసం వచ్చింది మూడు వందలకు పైగా, ఉన్నది కేవలం 220 బస్తాలు కావడంతో చాలా మంది రైతులకు నిరాశే ఎదురైంది. తమకు రెండు లారీలలో 880 బస్తాల యూరియా వస్తుందని చెప్పి ఇప్పుడు 220 బస్తాలు వచ్చాయని చెప్పడమంటేని ఆగ్రహంతో రోడ్డెక్కారు. మండల కేంద్రంలోని జడ్చర్ల-కోదాడ జాతీయ రహదారిపై ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తు రైతులు అరగంటకు పైగా రాస్తారోకో చేశారు. దీంతో వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ వై.ప్రసాద్ తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. డీఏఓ కానీ, కలెక్టర్ గానీ వచ్చేదాకా రాస్తారోకో విరమించేది లేదని రైతులు భీష్మించుకు కూర్చున్నారు. ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఒక్క రైతుకు కేవలం ఒక బస్తా మాత్రమే ఇస్తామని, రేపటినుంచి రెండు బస్తాలు ఇస్తామని చెప్పడంతో రాస్తారోకోను విరమించుకున్నారు. చాలా మంది రైతులు ఒక్క బస్తా కూడా రాకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు. కార్యక్రమంలో రైతులు చామల గిరిధర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల బారులు

గుర్రంపోడు : మండల కేంద్రంలోని ఆగ్రోస్ సెంటర్ వద్ద సోమవారం యూరియా కోసం రైతులు బారులు తీరారు. తెల్లవారుజాము నుంచే రైతులు పెద్ద సంఖ్యలో బారులుదీరారు. ఒక్కో రైతుకు ఒక్కో యూరియా బస్తా మాత్రమే ఇవ్వడంతో 280 మందికి మాత్రమే యూరియా అందింది. మిగతా రైతులకు అందకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు.

రైతుల రాస్తారోకో

మాడుగులపల్లి : ప్రభుత్వం సరిపడా యూరియా అందించకపోవడంతో ఆగ్రహించిన రైతులు సోమవారం మండల కేంద్రంలోని అద్దంకి- నార్కట్‌పల్లి రహదారిపై రాస్తారోకో చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో తాము ఇబ్బందులు పడుతున్నామన్నారు. సకాలంలో యూరియా చల్లకపోతే తాము తీవ్రంగా నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు అరగంట సేపు రైతులు చేపట్టిన రాస్తారోకోతో రహదారికి ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని రైతులకు సర్దిచెప్పి రాస్తారోకోను విరమింపజేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండలంలోని రైతులందరికీ సరిపడా యూరియాను సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

త్రిపురారం : మండల వ్యాప్తంగా రైతులకు యూరియా కష్టాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వరి పైరుకు యూరియా వేసే సమయం రావడంతో యూరియా అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం త్రిపురారం పీఏసీఎస్‌కు యూరియా వస్తుందని తెలుసుకున్న రైతులు పెద్ద ఎత్తున రావడంతో గందరగోళ పరిస్థితులు తలెత్తాయి. పోలీసుల పర్యవేక్షణలో రైతుకు 2 బస్తాల చొప్పున పంపిణీ చేశారు.



మాడుగులపల్లి : అద్దంకి -నార్కట్‌పల్లి రహదారిపై రాస్తారోకో చేస్తున్న రైతులు

హాలియా : అనుముల మండలంలోని కొత్తపల్లి పీఏసీఎస్ వద్దకు 40 మెట్రిక్ టన్నుల యూరియా బస్తాలు వచ్చాయి. విషయం తెలుసుకున్న రైతులు అనుముల మండలంలోని చుట్టుపక్క గ్రామాలకు చెందిన రైతులు ఆదివారం అర్ధరాత్రి నుంచే క్యూ కట్టి అక్కడే రైతులు నిద్రించి సోమవారం తెల్లవారుజాము వరకు జాగారం చేశారు. మండలంలోని వివిధ గ్రామాల రైతులతో పాటు చుట్టు పక్క రైతులు బారీగా పీఏసీఎస్ వద్దకు చేరుకొని తెల్లవారుజాము నుంచే క్యూ లైన్‌లో నిలబడ్డారు. సీఐ సతీష్‌రెడ్డి సిబ్బందితో అక్కడికి చేరుకొని రైతులను వరుసలో నిలబెట్టి టోకెన్ ప్రకారం పంపారు. యూరియా తక్కువగా ఉండడంతో ఒక్కో రైతుకు కేవలం రెండు బస్తాలు మాత్రమే ఇచ్చారు. అయినా సరిపోకపోవడంతోరైతులు వెనుదిరిగారు.

పెద్దఅడిశర్లపల్లి : పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద రాత్రి పగలు తేడా లేకుండా రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు. యూరియా ఎప్పుడు వస్తుందో తెలియక రైతులు సోమవారం తెల్లవారుజాము నుంచే తమ చెప్పులను లైన్‌లో పెట్టి సుమారు 600మంది ఎదురుచూశారు. అధికారులు కేవలం 200 బస్తాల యూరియా మాత్రమే పంపిణీ చేయడంతో మిగతా రైతులు నిరాశతో వెనుదిరిగారు.

సంక్షిప్త సమాచారం

సమస్యలు పరిష్కరించాలని సీపీఎం వినతి

నిడమనూరు : గ్రామీణ ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డీటీసీఎస్ మల్లికార్జున్, ఆర్ఐ శ్యాంకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ , మండల కమిటీ సభ్యులు నల్లబోతు సోమయ్య, మలికంటి చంద్రశేఖర్, చరణ్‌రాజు, కుంచెం శేఖర్, బాలనారాయణ, కేశవులు, సుదర్శన్, పరిపూర్ణ చారి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

అటవీ అధికారులకు నెమలి అప్పగింత

నిడమనూరు : జనారణ్యంలోకి వచ్చిన నెమలిని అటవీ అధికారులకు అప్పగించారు. నిడమనూరు మండలకేంద్రంలోని ఉన్నం ఈశ్వర్ ప్రసాద్ నివాసంలోకి వచ్చిన నెమలి గురించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ విక్రమ్‌కు నిడమనూరు ఎస్ఐ ఉప్పు సురేష్, ఉన్నం ఈశ్వర్‌ప్రసాద్ అందజేశారు. నెమలి ఆరోగ్యంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నం కోటి, స్థానిక పోలీసులు ఉన్నారు.

ఆటలపోటీలు ప్రారంభం

త్రిపురారం : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో బాలికల అండర్-14, అండర్-17 విభాగంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు జిల్లా సెలక్షన్ ఆటల పోటీలను త్రిపురారం ఎంఈఓ రమావత్ రవి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయకుమారి, నూనె సత్యనారాయణ, కిన్నెర బాబు, ఏడుకొండలు, కరుణాకర్‌రెడ్డి, లలిత, ఆండాలు, రవీందర్‌రెడ్డి, రజిత, రవికుమార్, విష్ణుకుమార్, సైదా తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్స్ డే

త్రిపురారం : మండల కేంద్రంలో సోమవారం డ్రైవర్స్ డే నిర్వహించారు. ఈసందర్భంగా యూనియన్ సభ్యులు కేక్ కట్ చేశారు. అనంతరం ఆల్ఫా ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ సలీం.. డ్రైవర్లకు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో షేక్ హుస్సేన్, వెంకట్, అంజి, మహేష్, కృష్ణప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మంజూరు పత్రాలు అందజేత

నిడమనూరు : మండంలోని వల్లభాపురం గ్రామంలో పలువురికి ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రాలను మార్కెట్ చైర్మన్ సత్యం, వల్లభరెడ్డి అందజేశారు. అనంతరం భూమి పూజ నిర్వహించారు.

రూ.66వేలు పలికిన గణేష్ లడ్డూ

పెద్దవూర: మండలంలోని చలకుర్తి గ్రామంలో యువశక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని లడ్డూకు సోమవారం వేలంపాట నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సల్ల అంజిరెడ్డి రూ.66వేలకు దక్కించుకున్నాడు. అదే విధంగా పెద్దవూర మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ లడ్డూను బచ్చు మనోహర్ రూ.40వేలకు దక్కించుకున్నాడు.

నిమజ్జనానికి గణనాథులు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని హౌసింగ్ బోర్డుకు చెందిన చిన్నారులు ఏర్పాటు చేసిన వినాయకుడు లబోంధర కమిటీ ఆధ్వర్యంలో హౌసింగ్‌బోర్డులో ఊరేగింపు నిర్వహించి దామరచర్ల మండల వాడపల్లి కృష్ణానదిలో సోమవారం రాత్రి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో లంబోదర కమిటీ సభ్యులు వేదస్య, శాన్వీ, లిఖిత, మల్లికా, లాస్య, విజయ, ఝాన్సీ, కవిత, రిషీ, అరవింద్, దైద శ్రీనివాస్, నందిపాటి నరేష్, గోపి, మహేష్, కిరణ్‌కుమార్, వెంకట్, శ్రీకాంత్, వెంకన్న, సాయి తదితరులున్నారు.